## చట్టం సాహితీ లోకం 95814 19999



### రస రమ్య కవితా శేఖరుడు - రామరాజు భూషణుడు

1.
ప్రబంధ యుగంబునిల విరిసెను
అష్టదిగ్గజ కవిగ వెలిగెను
రాయలల్లుని కొలువునుండగ
రామరాజుకు భూషణుడాయె
భట్టు మూర్తిగ పేరుగాంచెను

2.
కవిత గంధం, గాన బంధమ్
వసుచరిత్రము శ్లేష కావ్యమ్
హరిశ్చంద్ర నల ఉప ఆఖ్యా
నము, నరసభూపాలము వ్రాసె

3.
రాయలీయగ గమక కవియే
భట్టు మూర్తను బిరుదునందెను
కవియు, సంగీత కళకు నిధియు
పద్య కీర్తన మయం కావ్యాల్
వాణి యెదలో కవిగ మెరిసెను

4.
నలుబదైదుగ భారతమ్మున
యున్న కవిత్రయ పద్యాలన
వసువు కథనే వస్తువుగగొని
ఆరు ఆశ్వాసాలుగ వ్రాసె
అద్భుతమైన గ్రంథరాజమ్
తిరుమల నాయు కంకితమ్మిది

5.
వసుచరిత్రము మూడు రోజుల
కథా చరితము శుక్తిమతి, కో
లాహలుల ప్రణయ బంధంబిది
గిరిక వసురాజుల ప్రబంధమ్

6.
ద్వ్యర్థికావ్యం , అలంకారపు
కావ్యమొకటియు నరసభూపా
లీయమనగా రచన జేసెను
రామ రాజ్భూషణుడు పవిగాన్
జ్ఞాన వేత్తయు బుద్ధిశాలియు
సహజశ్లేషకు భూషణుండే!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
9703483648



## చట్టం సాహితీ లోకం 95814 19999



### సౌభాగ్య చిహ్నాలు - మట్టెలు

?పసుపు పారాణి పాదాలపై మెరిసే వెండి వెలుగులు
ముత్తయిదువ మురిపాపెనికివే అసలైన సిరులు.

బొటకన వేలు పక్కన చేరిన అందమైన ముద్రలు
గృహలక్ష్మి రాకను తెలిపే మంగళ సంకేతాలు.

?పెళ్లి పీటల మీద మొదలైన కొత్త జీవితం
భర్త క్షేమం కోరుతూ ధరించే దివ్య ఆభరణాలు.

?భూదేవిని తాకుతూ సాగే వినమ్రమైన నడకల అందం
ఇల్లాలి బాధ్యతలను గుర్తుచేసే పవిత్ర మెట్టెల అడుగుల శబ్దం.

గర్భాశయ ఆరోగ్యానికి నాడీ వ్యవస్థను ప్రేరేపించే ఒత్తిడి
విజ్ఞానంతో కూడిన మన సంప్రదాయపు అద్భుత ఆరోగ్య మర్మం.

?అత్తారింటి గడపలో మ్రోగే మువ్వల సందడి శబ్దాలు
ఆగి ఆగి వినపడే మట్టెల మధుర మంగళ ధ్వనులు.

మగువ మనసులోని మమకారాన్ని చాటే మధుర కావ్యం
ముత్తయిదువ జీవనానికివే వెండి పూల దీవెనలు.

?పాదాలకు అందాన్నిచ్చే అపురూపమైన నిండు వెండి అలంకారం
దాంపత్య బంధానికి ఇవే ఒక గట్టి బలమైన ఆధారాలు.

నిండు నూరేళ్ల వైభోగానికి నిత్యం నిలిచే సాక్ష్యం
స్త్రీ శక్తికి నిలువుటద్దం ఈ ముచ్చటైన వెండి మెట్టెలు!

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం 95814 19999

### ప్రేమరాహిత్యం లో మనసు :



నిరంతరప్రేమజీవిమనసు
ప్రేమ రాహిత్యంలో మనిషి
ప్రేమలో మునిగి రాలేని మనసు
బాల్యం అమ్మానాన్నలప్రేమకు బందీ

సహచరులతో మానసికబంధం ప్రేమ.
ఆడుకునే వ యసున ఆటలాంటే ప్రేమ
గురువుగారికిచదువులో చురుకైనవిద్యార్థి పై ప్రేమ
ఉత్తమ విద్యార్థికి చదువు పై ప్రేమ

వయసులోన సహచరి కోసం ప్రేమ
యువకుడైనపుడు సంపాదనపై ప్రేమ
నడివయసున పిల్లల పెంపకంలో ప్రేమ.
మలివయసున ఆధ్యాత్మికత పై ప్రేమ

బిడ్డల బిడ్డలపై ఎనలేని చెప్పలేని ప్రేమ
అపురూపముగా కట్టుకున్న ఇంటిపైన ప్రేమ
మట్టిని నమ్ముకున్న కర్షకునికి మట్టి పై ప్రేమ
ఇంటికి వొచ్చిఅచ్చోచ్చిన పశువు పై ప్రేమ

అపురూపం గా పెంచుకున్న పెంపుడు
జంతువులు, పక్షులు, మొక్కలపై ప్రేమ.
పశు పాలకులకు పశువులపై ప్రేమ
నిరంతరశ్రామికునికి శ్రమపై ప్రేమ

సైనికులకుదేశ రక్షణ పై ప్రేమ
దేశభక్తులకు దేశం పై ప్రేమ.
నిజభక్తులకు భగవత్ ప్రేమ.
ప్రేమరాహిత్యంలో మునిగిన మనుజులు
తిరిగి రాని నిరంతర ప్రేమకులు వీరు

డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.
వి. కోట. చిత్తూరు జిల్లా.
9000169823.

## చట్టం సాహితీ లోకం 95814 19999

### ప్రేగు బంధం



-ప్రేగు బంధమా..?? ప్రేగు రుగ్మత..??

-మారి, తెవులు,చీడ, పీడ,బాధ,హింస, సంకటం,ఈతిబాధలు, -నీతి లేని జాతి,భామలు,మురికి చోటు, దోమల ఉపద్రవం, కడగండ్లు, ఉత్పాతం, రోగస్థలం, పశుమహమ్మారి -ప్రేగుప్రతి బంధక రసం కావాలి ఈ అవిభక్త, విభక్త కుటుంబ వ్యవస్థకు పట్టిన అవస్థ నివారణకు.వదలింపుకు
-ప్రేగు బంధమా ! ప్రేమ రుగ్మతా..!!
-ప్రేగు బంధంలో క్షీణిస్తున్న ప్రేమ, రక్త బంధాలు లేని ప్రేగు బంధాలు..
-వ్యాపార, వాణిజ్య సంస్థల, వ్యవస్థలగా, ప్రేగు, ప్రేమ రాణింపు..
-బంధుత్వం లో లేదు గుణింపు..
-ఆర్థిక శక్తుల కేంద్రీకరణలో గణింపు,తల్లిదండ్రుల దీవనలు లేని ముగింపు,
-ఆత్మబంధుత్వం తోనే లెక్కింపు, పొరుగింటి పుల్లకూరతో మదింపు,
-నేస్తపు నీడల తోనే ఊరడింపు,తల్లిదండ్రుల సంపదతోనే ఆరగింపు,
-నిటారు చెట్టు పై నిట్టుర్పుల ఊరేగింపు, చూసేవారికి చేదు ఏవగింపు..
-కర్మ సిద్ధాంతాన్ని మురిపిస్తున్న ముచ్చట్లు,సోదర,సోదరీమణుల ఆశీస్సుల ఇక్కట్లు,
-పిలిచిన పేరంటంలో అవమానం, కుటుంబ వ్యవస్థలో విష కంటకాలు,
-యుక్తాయుక్తం తెలియని రక్తం, సూక్తులుకే పరిమితమైన కుయుక్తులు,
-అసంబద్ధత తెలియని కొలబద్దత,పేద సోదరులపై నిషిద్ధత ,
-విశృంఖల, ధనిక,విష, కుటుంబ సంస్కృతిలో మానవత్వం కొరత,
-వయస్సు చిన్నది అయినా,మనసు గొప్పది కావచ్చు, వయస్సు మర్రిచెట్టు అయినా, హృదయానికి ఉదయం పూట లేకపోవచ్చు.. ఆవగింజకు వారసులు కావచ్చు..
-నా సంపూర్ణ వ్యక్తిత్వానికి, వికాసానికి పాతర, మీకు జాతర కారాదు అని నా మొర.. వేయకండి వానపాముకు ఎర.. బంధాలు సుగంధాలు కావాలంటే రగిలే ప్రేమ రుగ్మతలు వద్దు..ప్రేగు బంధం హద్దు..

చందు ఆంజనేయులు,
విశ్రాంత ప్రాచార్యులు

## చట్టం సాహితీ లోకం 95814 19999

### నరరూప రాక్షసుడు ట్రంప్



ఓ నరహంతకుడా ట్రంప్
అగ్రరాజ్య అహంకారివి నీవు

ఎంత మందిని చంపుతావు
ఎన్ని రాజ్యాలు కూల్చుతావ్

ఎన్ని అమాయక ప్రాణాలు
జీవ శవాలగా మారాయి

ఎంతమంది పసి బాలురు
మీవలన ప్రాణాలు విడిచారు

ఇంకానీకు రాజకాంక్ష తగ్గలేదా
ఎంతమంది ప్రాణాలు తీస్తావు

నీవు నీ దేశం అమెరికా తప్ప
ఏది ఉండకూడదా

నీకు రాజ్య కాంక్ష తగ్గలేదా
నీ అహంకారపు ఆవేశంతో

ఎంతమందిని
పొట్టన పెట్టుకుంటావ్

నీవు నరరూప రాక్షసుడవా
లేక నరహంతకుడవా

నీలో మానవత్వం లేదా
నీవు అసలు మనిషివేనా

నీలాంటి దుర్మార్గున్ని
వాళ్లు ఎలా ఎన్నుకున్నారు

నీ వలన ప్రపంచం మొత్తం
హస్తవ్యస్తంగా మారింది

దేశాలు సంక్షోభంలో పడ్డాయి
ధరలు ఆకాశంలో నిలిచాయి

ఇప్పటికైనా యుద్ధం ఆపు
లేకుంటే నీకు చావు తప్పదు

ఇకనైనా ఆవేశం వీడి
ఆలోచనతో యుద్ధం ఆపు

నరహంతకుడిగా నీవు
చరిత్రలో నిలవ వద్దు

రచన సొపాటి ప్రభాకర్
నంది,సాహితీ రత్న,తెలుగు తేజం అవార్డుల గ్రహీత

## చట్టం సాహితీ లోకం 95814 19999



### జై పాతాళ భైరవి...! నరుడా...ఏమిరా నీ కోరిక...?

తల్లీ...కష్టాల కత్తులపై
నా పాదాలు రక్తమోడుతున్నాయి
కన్నీళ్లు నైవేద్యమై జారుతున్నాయి
ఉద్యోగం ఊడిపోగా
ఇంటిలో పొయ్యి చల్లారిపోయింది...
అప్పుల పాము కసిగా కాటేస్తోంది...
ఊపిరి అణగదొక్కిన
బండరాయిలా ఉంది నా చీకటి జీవితం...
మరణమొక్కటే శరణ్యంగా కనిపిస్తోంది...

తల్లీ...అర్జంటుగా
ఒక "లక్ష రూపాయలు" కావాలి...
అంతేనా డింభకా...?
లక్ష కాదు..."కోటిరూపాయలిస్తా"...
తీసుకో...! ఒక్క క్షణంలోనే
ఖాతాలోకి వరదలా
చేరిన "కోటి రూపాయలు"
కళ్లలో మెరుపులై మెరుస్తుండగా
ఇది కలనా... నిజమా...
అన్న సందేహం కరిగిపోయింది...

ఔను ఇది నిజంరా నీ తల్లి వరం రా...
నీ నమ్మకానికి దక్కిన ప్రతిఫలం రా...
అని నవ్వి తల్లి మాయమైపోయింది...

జై పాతాళ భైరవి...!
నరుడా...మళ్ళీ ఏమిరా నీ కోరిక..?
చిన్న...గ్యాస్ బండ...కావాలి తల్లీ...

సారిరా డింభకా...!
కోటి వరాలైనా ఇస్తానురా...కానీ
ఆ గ్యాస్ బండ ఒక్కటి అడక్కురా...

ఎందుకు తల్లీ...?
పశ్చిమాసియాలో భీకరమైన
యుద్ధాగ్ని రగులుతోందిరా...
అగ్ర రాజ్యాలు ఉగ్రరూపం దాల్చేరా
అణుబాంబుల ఆట ఆరంభమాయేరా...
గ్యాస్ బండలు ఇప్పుడు
వంట కోసం కాదురా...డింభకా...అవి
ప్రళయానికి విలయానికి ఆయుధాలురా..

అందుకే ప్రపంచాన్ని
బాంబుల భయంతో బంధించే
ఉగ్ర రూపం దాల్చిన
అగ్రరాజ్యాధినేతల్ని
అడుగరా....డింభకా...అంటూ
మిస్సైల్స్ పొగలో మాయమైపోయింది...

అయ్యో నా వరం
హర్మూజ్ జలసంధిలో
ఆయిల్ నౌకలా
చిక్కుకు పోయింది
జై పాతాళ భైరవి...!
జై పాతాళ భైరవి...!
అని ఎంతగా అరచినా
వరాలిచ్చే నా తల్లి కనకదుర్గ
కనిపించదాయే కరుణించదాయె...!

ఓ యుద్ధ మదాంధుడా...!
నీ యుద్ధ విమానాల
బాంబులమోతతో
భూమి గుండెల్లో
భూకంపం పుట్టె కదరా...
వంటకు కావాల్సిన గ్యాస్ బండ సైతం
ప్రళయ విలయ జ్వాలగా మారె గదరా...

ఒక్కసారి చూడరా
పిల్లల కన్నీటి సముద్రాన్ని
అగ్గిలో బుగ్గైన
అమాయకుల జీవితాల్ని
ప్రపంచాన నిండిన
నిట్టూర్పుల శ్వాసల్ని...


ఇకనైనా ఆపరా...
నీ రాక్షస క్రీడను...
చేయకురా రక్తంతోస్నానం...
చేయకురా
శవాల గుట్టలపై
శిధిలాలపై శివతాండవం...
వ్రాయకురా...
మానవత్వానికి మరణశాసనం...
ఆపరా యుద్ధాన్ని ఇకనైనా ఆపరా.

రచన:
కవి రత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్



## చట్టం సాహితీ లోకం 95814 19999

### గద్య తిక్కన (ఇష్టపదులు)



1.
రాజమండ్రి నందున రమ్యముగ జనియించె
వీరేశలింగంబు విప్ర కుటుంబములో,
బాపమ్మ సాధ్వితో బాల్య వివాహ మాడి
గుర్తించెను గాదే గొప్ప దురాచారము,
సంఘ సంస్కరణలను సమర్థవంతముగా
నిర్వహించిన గొప్ప నేత గదా పంతులు,
బ్రహ్మసమాజంబును ప్రారంభించినట్టి
గద్య తిక్కన గదా కందుకూరి కృష్ణా!!

2.
హరిజనోద్ధరణకై అవిరళ కృషిని జేసి
జనుల మన్నన పొందె జగతిన కందుకూరి,
బాలికల కోసమై పాఠశాలను నడపి
సేవలు చేసినట్టి చేటుడు కందుకూరి,
విధవ వెలదుల కెల్ల వివాహంబులు చేసి
ఖ్యాతి పొందిన ఘనుడు గాడే కందుకూరి,
ఆంధ్రకవుల చరిత్ర నద్భుతముగ వ్రాసి
పేరు పొందిన వ్యక్తి పెనుపు తోడ కృష్ణా!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి,
చెన్నై

